

2లో

## మార్కాపురం సబ్ కలెక్టర్ గా రాహుల్ మీనా

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 20 బుధవారం సంపుటి : 27 సంచిక : 279

## తెలుగు దేశం పార్టీలో భారీగా

# యువత చేరిక



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీలో భారీగా యువత చేరారు.నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మార్కాపురం పట్టణం లో జవహర్ నగర్ లో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నివాసం వద్ద జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, పోల్ స్ట్రాట జిస్ట్ అశోక్ పాల్గొని బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ఏ రకంగా కష్టపడి అత్యధిక ఓట్లు సాధించవచ్చు, పోల్ మేనేజ్మెంట్ ఏ రకంగా మేనేజ్ చేయాలో ప్రతి కార్యకర్తకు అర్థమ య్యే రీతిలో చక్కగా వివరించారు. అనంతరం మార్కాపురం పట్టణంలో 11వ వార్డ్ కు చెందిన యువత ఫిరోజ్ , నాయుడు ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు 2లో

## అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు

**- రావులపల్లి రవీంద్రనాథ్**



అగ్ని న్యూస్, బేస్తవారపేట: అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని,ఎన్నికల ముందు అంగన్వాడీలకు పాదయాత్రలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల ను అమలు పరచాలని మాత్రమే అడుగుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మె కార్యక్ర మం మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో బేస్తవారిపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగ న్వాడీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి రవీంద్రనాథ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లో

## లంచావతారం ఎత్తిన తూనికల కొలతల శాఖ అధికారులు

- మామూలు ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తా
- వ్యాపారస్తులను జలగలా పీక్కు తింటున్న సీఐ



5లో

## నిర్మాణాలకు అనుగుణంగా సిమెంట్ అందజేయాలి

**- బీజేపీ నేత పీవీ**



2లో

# నిర్మాణాలకు అనుగుణంగా సిమెంట్ అందజేయాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: నిర్మాణాలకు అనుగుణంగా ఇళ్ళ లబ్ధిదారులకు సిమెంట్ అందజేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పి వి కృష్ణారావు డిమాండ్ చేశారు.పట్టణంలోని పెద్ద నాగులవరం రోడ్డులో గల కేంద్ర ప్రభుత్వ నిధులతో పేదల కోసం గృహాల నిర్మాణ లను వేగవంతం చేయాలని కోరారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఇస్తున్న సిమెంటును డిమాండుకు తగ్గట్టుగా సిమెంట్ ను ప్రభుత్వ అధికారులు ఇవ్వటం లేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై హౌసింగ్ డి ఈ పవన్ కుమార్ తో మాట్లాడారు. బిజెపి బృందంతో డిఈ ప్రస్తుతం కొంచెంజాప్యం జరిగింది ని ముందు జరగకుండా సకాలంలో సిమెంట్ అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు స్టాక్ ఉన్న సిమెంట్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకట రమణ రావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు లు పాల్గొన్నారు.

# మార్కాపురం సబ్ కలెక్టర్ గా రాహుల్ మీనా

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం సబ్ కలెక్టర్ గా రాహుల్ మీనా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మార్కాపురం సబ్ కలెక్టర్ గా పనిచేసిన సేతు మాధవన్ ను రాష్ట్ర ఎంఎస్ ఎంఈ కార్పొరేషన్ కు సీఈఓ గా బదిలీ చేశారు. 2021 బ్యాచ్ కు చెందిన మీనా ఒకటి రెండు రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

# తెలుగు దేశం పార్టీలో భారీగా యువత చేరిక

కందుల నారాయణ రెడ్డి సమక్షంలో 65 మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఫిరోజ్ తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణ రెడ్డి అన్న తోనే భవిష్యత్తులో మార్కాపురం నియోజకవర్గంలో యువతకు ఉపాధి లభిస్తుందని అందువల్లే తెలుగుదేశం పార్టీలో చేరామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నారాయణరెడ్డి అన్నను గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో అవినాష్ సింగ్, షరీఫ్, నిజాం, మధు,గణేష్ సింగ్, అబ్దుల్,రియాజ్, సిద్దిక్, ముత్తు,రాజేష్ నాయుడు, శ్రీను రెడ్డి,శివయాదవ్, పవన్, గణేష్, అశోక్, వెంకటేశ్వర్లు యాదవ్, సోహైల్ ,రాజేష్, అల్తాఫ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, రంగస్వామి, రాజశేఖర్ యాదవ్,జాన్ నాగేంద్ర, ప్రసన్న,మోజెస్,వెంకటయ్య,శ్రీరాం సురేష్,ప్రసాద్,నజీర్,చరణ్ ,జానీ,నిశాంత్, ఐసాక్, సాయికుమార్, తుంపాటి శ్రీను,యవనాధ్, డాక్టర్ సాయి,శ్రీనివాసులు(ఆర్మీ ),ఆకాష్, జగదీష్ ,సుబ్బు, దుగ్గి శివారెడ్డి, శివప్రసాద్ నాయక్, మణికంఠ, నవీద్, భాష, గణేష్ నాయుడు, మనోజ్, అబ్దుల్ సుకుర్, వంశీ నాయక్, లోకేష్ నాయుడు, నందు నాయక్, మహేష్ నాయక్, అల్లూరయ్య తదితర 65 మంది యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, మట్టం వెంకటేశ్వర్లు, ఉడుముల చిన్నపరెడ్డి,నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు,యూనిట్ ఇన్చార్జి లు,బూత్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డ్ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు

అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కన్నా రూ. 1000లు అదనంగా ఇస్తామన్నమాటను జగన్ మోహనరెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అవుట్ సోర్సింగ్ విభాగంలో పని చేసే ప్రతి ఒక్కరికి రూ. 26 వేలు ఉండాలన్న సుప్రీమ్ కోర్టు ఆదేశాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో మోడీప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఐసీడీఎస్ కు బడ్జెట్ కేటాయింపులో తగ్గించుకుంటూ వస్తూ, పని భారం మాత్రం పెంచుతుందన్నారు.ఆందోళన లో భాగంగా కార్యకర్తలు బిక్షాటన చేపట్టారు.

# సమస్యలు తీర్చకపోతే సమ్మె బాట తప్పదు



అగ్ని న్యూస్, కంభం: సమస్యలు తీరని పక్షంలో సమ్మె బాట తప్పదని సమగ్ర శిక్షా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈనెల 16 నుండి 19 వరకు చేపట్టిన పెన్ డౌన్ ఫలితంగా విద్యా సంబంధిత వ్యాపకాలకు దూరంగా తమ ఉనికిని ప్రభావితం చేసి వారి ఆవశ్యకతను చాటి చెప్పారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోరికలు తీర్చని తరుణంలో సమ్మె బాట తప్పదంటూ ఒంటి కాలిపై నిలుచుని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# తుఫాన్ కు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: నియోజకవర్గంలోని కొమరోలు మండలం తంబళ్లపల్లె, త్రిపురాపురం (గుమ్మలపల్లె) గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు పప్పు శనగ ,టమోటా పంటలకి నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న పంటలను బిజెపి నాయకులు మంగళవారం పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకటరామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ కార్యదర్శి యం వి రమణ, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



అగ్ని న్యూస్, పొదిలి:వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట సైదులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ వీధిలోని దుఖాణ దారులకు ఎస్ఐ వెంకట సైదులు అవగాహన కల్పించారు.దుకాణాల ఎదురు అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



అగ్ని న్యూస్, దోర్నాల: యర్రగొండపాలెం లోని గురుకుల పాఠశాలలో జోన్ 3 క్రింద ప్రకాశం, కర్నూలు, నెల్లూరు జిల్లాల క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమవనున్నాయి. ఈ సందర్భంగా దోర్నాల ఎస్టీ హాస్టల్ లో 25 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను ప్రకాశం జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, దోర్నాల ఉపసర్పంచ్ రసూల్ లు అందజేశారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను మేల్కొలుపుతాయి

### - ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ





అగ్ని న్యూస్, కంభం: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత ,స్పృహను మేల్కొలుపుతాయని ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అందరిలో ఆసక్తిని కలిగిస్తూ శాస్త్ర సాంకేతిక అంశాలతో అలరించింది. పిఎంసీ చైర్మన్ మార్క్ ఆశీర్వాదంలు రిబ్బన్ కటింగ్ చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ప్రదర్శనలను తిలకించి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు.కంభం ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థి పి.యోగి యశ్వంత్ ప్రదర్శించిన చంద్రయాన్-3 ప్రథమ స్థానంలో నిలువగా, జడ్పీ గర్ల్స్ కంభం విద్యార్థిని కె . సుధేష్ణ రూపొందించిన రైల్వే ట్రాక్ సురక్షా వారధి 2వ స్థానంలో, జడ్.పి.హెచ్.ఎస్ రావిపాడు విద్యార్థిని వి.తులసి తయారుచేసిన ధరణిలో ధన్వంతరులు 3వ స్థానంలో నిలిచాయి. ఈ 3 ప్రదర్శనలు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ చెగిరెడ్డి.తులసమ్మ హాజరై మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించే ఇలాంటి ప్రదర్శనల వలన నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని అన్నారు.మండల విద్యాశాఖ అధికారి బి.మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయంటూ విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా అభివర్ణిస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు వీరనారాయణ,కేశవ మొయినుద్దీన్, కిరణ్ కుమార్, పాండురంగ బాబు, బి. పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దీక్షిత్ భారత్...ఎల్ ఐ డి కార్యక్రమము విజయవంతం చేయాలి

అగ్ని న్యూస్,పెద్దారవీడు: దీక్షిత్ భారత్, ఎల్ ఐ డి కార్యక్రమము విజయవంతం చేయాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీక్షిత్ భారత్ కార్యక్రమము విజయవంతం చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు, ఆశ కార్యకర్తలకు తెలిపారు. అదేవిధంగా జగనన్న ఆరోగ్యశ్రీ కార్యక్రమం కింద ఇప్పుడు 25 లక్షల వరకు వైద్య సేవలు అందిస్తారని, ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఈనెల 27వ తేదీ నుంచి జరుగుతున్న లెప్రసి కేస్ డిటెక్ట్ విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుభాని, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: నియోజకవర్గ పరిధిలోని కొనకనమిట్ల మండలం లోని గొట్లగట్టు గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు షేక్ సైదా,ముఖ్య ప్రసంగికులు రెవరెండ్ పురుషోత్తం ,రెవరెండ్ గుర్రం శేఖర్, పాస్టర్ అసోసియేషన్ నాయకులు నిశనం ఇమ్మానియేల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడబలిమి వెంకటేశ్వరరావు, బొడ్డు సతీష్, బడేసా, రెహనాబాను, నాగరాజు సంఘ సేవకులు కరిముల్లా బేగ్ స్వామి పద్మావతి, ప్రసంగికులు, సంఘ సేవకులు, పాస్టర్లు పాల్గొన్నారు.

## కలవరపెడుతున్న కరోనా కేసులు



అగ్ని న్యూస్, ఒంగోలు: దేశంలో మళ్లీ కరోనా కేసులు కలకలం సృష్టిస్తున్నాయి.కొత్తగా 142 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.యాక్టివ్ కేసుల సంఖ్య 1,970కి చేరాయి. కరోనా తో కర్ణాటకలో ఒకరు మృతి చెందారు. సోమవారం కేరళలో ఐదుగురు, యూపీలో ఒకరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో కరోనా మృతుల సంఖ్య ఏడుకు చేరింది. కరోనా కారణంగా ఇప్పటి వరకు 5,33,318 మంది మరణించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కరోనా నుంచి 4.44 కోట్ల మంది రికవరీ కాగా, రికవరీ రేటు 98.81 శాతంగా ఉంది.ఒక్క కేరళలోనే తాజాగా 115 కేసులు నమోదు అయ్యాయని, మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,749కి చేరిందని ఆరోగ్య శాఖ తెలిపింది. కేరళ పొరుగు రాష్ట్రం కర్ణాటకలో 10 కేసులు నమోదు కాగా, ఒకరు మరణించారు.దేశంలో సోమవారం కొత్తగా 260 కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

## నిరుపేద ఒంటరి మహిళకు నిత్యవసర సరుకుల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: హెల్పింగ్ హాండ్స్ హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య ఆధ్వర్యంలో నిరుపేద ఒంటరిమహిళకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అనునిత్యం ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమంతో ముందుకు సాగుతున్న తరుణంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మంగళవారం మార్కాపురం పట్టణానికి చెందిన గురమ్మ అనే ఒంటరి మహిళకు ప్రమాదవశాతుయాక్సిడెంట్లో చెయ్యి విరిగి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ బ్రతుకు జీవనం దుర్లభంగా మారింది. ఈ తరుణంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మోతుకూరి అంజిరెడ్డి,కాసుల ప్రవీణ్ కుమార్ దాతల సహకారంతో గురమ్మ అనే మహిళకు బియ్యము, నిత్యవసర సరుకులు, కూరగాయలను పంపిణీ చేయడం చేశారు. ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ప్రవీణ్ కుమార్ అంజి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే నిత్యం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య గారు కోరారు. ఎవరైనా దాతలు గురమ్మ చెయ్యి ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందజేయాలంటే 9603580633 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

## మహిళా మోర్చా నగర అధ్యక్షురాలిగా ధనిశెట్టి పావని




అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో బిజెపి బలోపేతం కోసం కార్యకర్తలను కార్యోన్ముఖులను చేసేందుకు పార్టీ బాధ్యతల లో యువతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పీవీ శివా రెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి ,జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి,మహిళా మోర్చా నగర అధ్యక్షురాలిగా ధనిశెట్టి పావని ని నియమించారు. ఈ మేరకు బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పీవీ శివారెడ్డి చేతుల మీదుగా ధనిశెట్టి పావనికి పార్టి కండువ కప్పి నియామక పత్రమును అందించారు. అనంతరం పీవీ శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తమ గృహము నుండి జీవిత భాగస్వామి, సంతానాన్ని సైతం పార్టీ బలోపేతానికి మరో కార్యకర్తగా తయారు చేయాలని,ఈ విషయంలో జిల్లా మీడియా ఇన్చార్జి ధనిశెట్టి రామునాయుడు ముందున్నారని, మంచి ఆలోచన చేసి తమ అర్ధాంగి ధనిశెట్టి పావని నిపార్టీ బలోపేతం కోసం పనిచేసే కార్యకర్తగా తీసుకుని వచ్చారని, ఇది ఒక నూతన సాంప్రదాయంగా అభివర్ణించారు. వీరి ఆగమనానికి కృషిచేసిన తీగల సత్యవతిని అభినందించారు. భర్త అడుగుజాడల్లో పావని భారతీయ జనతా పార్టీకి ఎనలేని కృషి చేయాలని, మరింతమంది కార్యకర్తలను పార్టీకి పరిచయం చేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగరవేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. తీగల సత్యవతి మాట్లాడుతూ మీడియా ఇన్చార్జిగా భారతీయ జనతా పార్టీకి విస్తృతమైన సేవలు అందిస్తున్న దనిశెట్టి రాము నాయుడు లాగే వారి సతీమణి పావని కూడా బిజెపి పార్టీ ఉన్నతి కి పాటు పడతారని తెలిపారు వీరి అధ్యక్షతన నగర కమిటీ ఏర్పాటై పార్టీ విజయ సోపానాలు అధిరోహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జజ్జర కృష్ణ వేణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు చిట్టా తిరుమల,బిజేపి మీడియా ఇంచార్జ్ ధనిశెట్టి రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# లంచావతారం ఎత్తిన తూనికల కొలతల శాఖ అధికారులు

అగ్ని న్యూస్, తర్లుపాడు: వ్యాపారస్తులను మార్కాపురం తూనికల కొలతల శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రియాజ్ జలగలా పీక్కు తింటున్నాడు.వ్యాపారస్తులను భయాందోళనకు గురిచేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నాడు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై,మా విధులకే ఆటంకం కలిగిస్తావా అంటూ, మీపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామంటూ బెదిరిస్తున్నాడు. తర్లుపాడు మండలంలో గత రెండు రోజులనుంచి వ్యాపారస్తులను భయాందోళన గురిచేస్తూ మామూలు ఇవ్వకపోతే కేసు నమోదు చేస్తానంటూ తిరుగుతున్నాడు.

వ్యాపారస్తులు ఈయన ఆగడాలు తట్టుకోలేక, ఒక్కొక్క షాపు నుంచి 5000 రూపాయల నగదును వ్యాపారుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వసూలు చేసి మొత్తం లక్ష రూపాయల వరకు మంగళవారం తనిఖీలకు వచ్చిన సీఐ రియాజ్ కు, సిబ్బందికి, తన షాపులో కూర్చోబెట్టి మరి అందజేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.దీంతో వ్యాపారస్తులను స్వేచ్ఛగా నీ ఇష్ట ప్రకారం అమ్ముకోండి అంటూ ఆదేశాలిచ్చారు. దీంతో తర్లుపాడులో కిరాణా షాపులన్నీ తెరిచి ఉండగానే, బస్టాండ్ సెంటర్లో ఒక చిన్నపాటి కూల్ డ్రింక్ షాపులోకి వెళ్లి నువ్వు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు కూల్ డ్రింక్స్ ను అమ్ముతున్నావంటూ బెదిరించాడు. షాప్ యజమాని ఎదురు తిరిగి,నేను ఎమ్మార్పీకే విక్రయిస్తున్నాను, మీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలంటూ నిలదీశాడు. దీంతో ఆ ప్రాంతమంతా ప్రజలు గుమి గూడడంతో విధి లేని పరిస్థితుల్లో, మజా బాటిల్ పై పది రూపాయలు ఎక్కువ అమ్ముతున్నామంటూ 20వేల రూపాయలుడిమాండ్ చేశాడు. షాప్ యజమాని ససేమిరా అనడంతో ఒక నోటీస్ అందజేసి వెనితిరిగాడు.గతంలో కూడా ఒంగోలుకు చెందిన తూనికల కొలతలు శాఖ అధికారులు, రాజస్థాన్ ప్రాంతానికి చెందిన ఠాగూర్ అనే వ్యక్తి స్వీట్ దుకాణం వద్దకు వెళ్లి 10,000 రూపాయలు లంచం తీసుకోవడంతో, ఆ స్వీట్ దుకాణ యజమాని బోరున విలపించాడు. దీంతో స్థానికులు ఒంగోలు తూనికల కొలతల శాఖ అధికారులకు దేహ శుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. దీంతో ఉన్నతాధికారులు లంచం తీసుకున్న అధికారులను సస్పెండ్ చేశారు.ప్రజలకు నాణ్యమైన సరుకులు, కచ్చితమైన తూకాలను, ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా, చర్యలు చేపట్టవలసిన అధికారులే, ఇలా లంచావతారం ఎత్తడంతో, వ్యాపారులు ప్రజలకు కల్తీ సరుకులు యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారంలు స్పందించి, మార్కాపురం తూనికల కొలతల శాఖ అధికారులపై, సమగ్ర విచారణ జరిపి,సరియగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL